
31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 17 డిసెంబర్ 2025 | పేజీలు : 8

## సీనియర్ సిటిజెన్లకు అండగా ఉంటా



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 16:** సీనియర్ సిటీజెన్లకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు వయోధికులకు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, పూసాల అశోక్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఎండి. యాకుబ్, ప్రకాష్ రావు, ఎమ్.డి. ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, రాజ్ గోపాల్ చారి, సంజీవ రావు, నారాయణ, పుల్లూరి సత్యనారాయణ ఇంద్రయ్య, కరుణ, విఠల్, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులకు అండగా ఉంటా

**అభివృద్ధికి నిధులు కేటాయిస్తా....**

**నిజమైన పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరగదు..**

**కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది..**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 16 :** నూతనంగా గెలిచిన సర్పంచులకు అండగా ఉంటానని, అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని, నిజమైన పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరగదని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు అభినందన సభ ఏర్పాటు నిర్వహించగా, ఈ సందర్భంగా సర్పంచులు, వార్డు -2లో

## మూడవ విడత సర్పంచ్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**-పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు 163 బిఎన్ఎస్ 144 సెక్షన్ అమలు**

**-విజయోత్సవ ర్యాలీలలు, ఊరేగింపులకు అనుమతి లేదు**

**-ఎస్పీ అశోక్‌కుమార్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 16 : జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేం దుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడవ విడతకు సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి,ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్లటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 45 రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్ఐలతో పెట్రోలింగ్ టీమ్స్ తో మొత్తం 853 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో -2లో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 16 :** సైనికుల వల్లనే నేడు మన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని మరియు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించేది వారేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమర జవాన్ల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగాలను స్మరించుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని మరియు సైనికుల యొక్క త్యాగాలు -2లో

### అధికారులు సమన్వయంతో

## ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 16: నేడు జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం పెగడ పెల్లి, ఎండపెల్లి, గొల్లపెల్లి మండలంలో నేడు జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలించారు. 2లో

## సర్పంచ్‌కు ఉపసర్పంచ్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 16 :** కమాన్‌పూర్ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ను బాపూజీ నగర్ వాసులు మంగళవారం ఘనంగా సన్మానించారు.కమాన్‌పూర్ సర్పంచ్‌గా విజయం సాధించిన రంగు సత్యనారాయణ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్,ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్ కమాన్‌పూర్ 7వ వార్డ్ సభ్యులు పంజా సాయిరాం గౌడ్‌లను సన్మానించారు.కమాన్‌పూర్ బాపూజీ నగర్‌కు చెందిన గొడిసెల స్వామి తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 16 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ మరియు వార్డు సభ్యులను గుండారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పిడుగు శంకర ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.వార్డు సభ్యులు పిడుగు సదయ్య దామెర దేవయ్య పిడుగు కవిత సదయ్య లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిడుగు స్వామి, గుండా నరసయ్య,గోస్కుల స్వామి, ముకుంద శ్రావణ్, పిడుగు సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత సర్పంచ్ ఎన్నికలకు...

**మొదటి పేజీ తరువాయి...** నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూత్ లోనికి తీసుకువెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేధమన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని, విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమన్నారు. ఎంసిసి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో...

**మొదటి పేజీ తరువాయి...** స్పూర్తి నింపుతుందని వారు తెలుపుతూ పాకిస్తాన్ చెరలో బందీగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని మరియు సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని వారు చెప్పారు. 1970లో కరడు కట్టిన పాకిస్తాన్ పై భారత్ సాధించిన అపూర్వ విషయం ఒకటి గుర్తు వస్తుందని ఆ విజయంతో బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, భారత అమర జవాన్ త్యాగాలు పునాదులపై బంగ్లాదేశ్ పుట్టిందని విజయ్ దివస్ భారత చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖించబడినదని, భీకరంగా జరిగినటువంటి యుద్ధంలో పాక్ సైన్యం భారత్ ముందు యుద్ధం చేయలేక చేతులెత్తేసిందని చెప్పారు.ఈ సంవత్సరం 54 విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని మరియు ప్రతి ఒక్కరు వీర సైనికులను స్పూర్తిగా తీసుకోవాలని దేశానికి రక్షణ కవచంగా ఉండాలని వారు కోరారు.తూర్పు పాకిస్తాన్ ప్రజలు వారిని విముక్తి చేయాలని అనేకమార్లు విన్నవించారని మరియు వేడుకున్నారని చెప్పారు వారి యొక్క దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భారత్ పాకిస్తాన్ సైన్యంతో పోరాడి బంగ్లాదేశ్ ను విముక్తి చేసింది అని చెప్పారు. జై జవాన్ - జై జై జవాన్ %ం% జయహో భారత్ - జయహో జవాన్ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచులకు అండగా ఉంటా...

**మొదటి పేజీ తరువాయి...** సభ్యులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతనగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా అన్ని విధాలుగా సర్పంచులకు అండగా నిలుస్తానని, నిధుల విషయంలో సర్పంచులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరగదని, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త నుండి మంత్రిగా ఎదిగానని, ప్రజల మధ్య ఉన్న వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. నిధుల కేటాయింపులో, అభివృద్ధిలో అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సత్తా చాటారని, సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి ఆకర్షితులై ఎంతో మంది పార్టీలో చేరారన్నారు. కొందరు తనను కలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని సర్పంచులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, అభివృద్ధి ప్రభుత్వం దగ్గర ఉందని, నిధులు కేటాయించి అభివృద్ధి చేసేది ప్రభుత్వమన్నారు. మంత్రి అడ్లూరి సహకారంతో జగన్నాథ్ పూర్లో రూ. 18కోట్లతో వంతెనను మంజూరు చేయించానని, ఎమ్మెల్యేగా ఓడినా సీఎం రేవంత్రెడ్డి సహకారంతో మూడు నెలల్లో రూ. 30కోట్ల నిధులు మంజూరు చేయించన్నారు. పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి అడ్లూరి అండగా నిలుస్తారని భావిస్తున్నానన్నారు. నాడు అభివృద్ధిలో సీఎంతో తాను పోటీపడ్డానని, వైఎస్సార్‌తో పోటీ పడి జగిత్యాల జిల్లాలో జెఎన్టియూ, న్యాక్, వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేశానన్నారు. కొందరు తమ స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పొట్ట కొడుతున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పదేళ్ల కాంగ్రెస్ జెండా మోసిన నాయకులకు ఎంపిటిసి, జడ్పిటిసి టికెట్లు ఇవ్వాలన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# అధికారులు సమన్వయంతో....

**మొదటి పేజీ తరువాయి...** డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. పోలింగ్ ఎన్నికల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజు గౌడ్, డిపిఓ రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, మదన్మోహన్, రవి కుమార్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డీఎస్పీ రఘు చందర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నరసింహునికి జన్మ నక్షత్ర పూజలు



ధర్మపురి క్షేత్రస్థ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో మంగళ వారం ప్రధానాలయమైన లక్ష్మీ సమేత యోగానంద నరసింహాలయంలో స్వామి జన్మ నక్షత్ర పూజలు సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ప్రాచీన క్షేత్రమై, పలు ప్రత్యేక ప్రాధాన్యతలను సంతరించుకున్న వివిధ దేవాలయాల సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ ఆలయాలలో నరసింహ జన్మ నక్షత్ర ఉత్సవాన్ని ఘనంగా జరపడం సాంప్రదాయం."ఉగ్రం వీరం మహా విష్ణుం జ్వలంతం సర్వతో ముఖంబీ నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవము కాని చేతి గోళ్ళతో, హిరణ్యకశిపుని చీల్చి భక్తజన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశ, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అవతారాలకు భిన్నమైన అవతారం. 'వృషభే స్వాతి నక్షత్రే చతుర్దశ్యాం శుభదినే, సంధ్యా కాలే నిశాయుక్తే సంభోద్భూతం నృకేసరిబీ' వైశాఖ శుక్లపక్ష చతుర్దశి స్వాతి నక్షత్ర ప్రదోషకాలంలో నరసింహుడు అవతరించాడు. ముఖ్యంగా నరసింహ జన్మ నక్షత్రం స్వాతి కలిసి వస్తున్న మంగళ వారం ఉదయాత్పూర్వం నుండి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పంచోపనిషత్ యుక్త పూజలు, వేడుకలను నిర్వహించారు. స్వాతి నక్షత్రంను పురస్కరించుకొని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసన సభ్యులు ఉదయం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవస్థానం ఏసీ ఈఓ శ్రీనివాస్ సంకటాల, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల పర్యవేక్షణలో, అర్చకులు, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశశర్మ ఆచార్యత్వంలో విశేష కార్యక్రమాలను నిర్వహించగా, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ యుద్ధానికి నేటితో తెర

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్:** గ్రామపంచాయతీ ఎన్నికలకు నేటితో తెరపడనుంది. మూడో విడత ఎన్నికలకు సర్వం సన్నద్ధమైంది. హుజురాబాద్ డివిజన్లో సైదాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లోని సుమారు 111 గ్రామాల్లో 1034 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మంగళవారం పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామగ్రితో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం నుండి సామాగ్రిని తీసుకుని తమకు ప్రత్యేకంగా కేటాయించిన వాహనాల్లో గ్రామాలకు వెళ్లారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఏర్పాట్లను హుజురాబాద్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పోలీసు అధికారులు ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రతి మండలానికి ఒక ఎసిపి స్థాయి అధికారిని ఇంఛార్జిగా నియమించినట్లు తెలిపారు.

# రైతులు సకాలంలో విద్యుత్ బకాయిలు చెల్లించాలి

**-ఆటో స్టార్టర్లు తొలగించుకొని నీరు, విద్యుత్ వృథాను అరికట్టాలి**
**-రైతులను కలిసి సూచనలు చేసిన మెట్‌పల్లి డివిజనల్ విద్యుత్ శాఖ అధికారి మధుసూధన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (16) :** రైతులు సకాలంలో విధ్యుత్ బకాయిలు చెల్లించి సంస్థ కు సహకారాన్ని అందించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజనల్ విధ్యుత్ శాఖ అదికారి మదుసుధన్ అన్నారు. మంగళ వారం ఇబ్రహింపట్నం మండలంలోని గోదూర్,యామపుర్,రాజేశ్వర్ రావుపెట్, సత్తక్కపల్లె గ్రామలలో విధ్యుత్ శాఖ ఉన్నత అదికారులు పర్యటించి రైతులను కలిసి పలు సుచనలు చేశారు. ఈసందర్భంగా డిఈ మధుసుధన్ మాట్లాడుతూ వ్యవసాయ వినియెగాలకు రైతులు సవత్సరం కు రుపాయలు 365 చెల్లించాలన్నారు.రైతు సంఘల అధ్యక్షులు ఎప్పుటికప్పుడు బకాయిలు చెల్లించి సంస్థకు సహకారాన్ని అందించాలన్నరు.విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతున్నదని కావున రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని,ఆటో స్టార్టర్లతో విధ్యుత్ చేయరాదన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించుట కొరకు సిబ్బంది ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారని, రైతులు మెటరులకు కెపసిటర్లు బిగించుకోవాలని,విధ్యుత్ ప్రమాదల భారిన పడకుండా అప్రమత్తంగా ఉండలని,విధ్యుత్ సరఫరాలో ఎమైన లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు.రైతు సోదరులు పంటలు పూర్తిస్థాయిలో చేతికి అందేంతవరకు అప్రమత్తంగా ఉండాలని నీటిని,విద్యుత్‌ను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని,భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందేలా చూడాలని డీఈ మధుసుధన్ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎఇలు సతిష్, ప్రశాంత్,లైన్ ఇన్స్ పెక్టర్ అనతం, ప్రాంక్లిన్,లైన్ మైన్ శ్యామ్, ఎఎల్ఎం మహేష్, విధ్యుత్ సిబ్బంది శ్రీధర్, రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్**

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 16 :** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ తెలిపారు.మంగళవారం ధర్మపురి పట్టణంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులుతో సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి,పెగడపల్లి, వెల్లటూర్,ఎండపల్లి మండలాల్లోని అన్ని గ్రాను పంచాయితీ ల్లో సర్పంచ్ స్థానాలకు,వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు ఎన్నికలు ప్రశాంతం నిర్వహించేందుకు అధికార యంత్రాం గానికి సహకరించాలని, ఓటర్లు తమ ఓటుహక్కును వినియో గించుకోవాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది తను విధులను సకద్బందీగా



నిర్వర్తించా లన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా పంచాయితీ అధికారి రేవంత్, డిఎస్పీలు రఘుచందర్, రాములు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు

**-అనుచిత వ్యాఖ్యలు చేయడం కాదు...ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి**
**-ఇద్దరం రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్తాం... మీరు సిద్ధామా.?**
**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 16 :** జగిత్యాల ఎమ్మెల్యే ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని, అనుచిత వ్యాఖ్యలు చేయడం కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండని,ఇద్దరం రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాం...మీరు సిద్ధామా అని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే జగిత్యాల ఎమ్మెల్యే డా.యం.సంజయ్ కుమార్ తనపై, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావులపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కు ఆత్మవిశ్వాసం తక్కువ,అభద్రతాభావం, ఆత్మన్యునత ఎక్కువగా కనబడుతుందన్నారు. ఎమ్మెల్యేకు రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉండాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేసి 33 మెడికల్ కళాశాలలను మంజూరు చేసి పనులను ప్రారంభించారని గుర్తు చేశారు. జగిత్యాల మెడికల్ కళాశాల తన కృషితో వచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ వ్యాఖ్యనించడం విడ్డూరంగా ఉందని, నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తారని, ఎవరి కృషితోనో మెడికల్ కళాశాల రాలేదన్నారు. బీఆర్ఎస్ నుండి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కాంగ్రెస్ కండువా ఎందుకు కప్పుకున్నారని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజి జిల్లావాసులందరిదని, మెడికల్ కాలేజి విద్యార్థులకు మంచి విద్య అందాలనే ఉద్దేశ్యంతోనే తాను మెడికల్ కళాశాలను సందర్శించానని, మెడికల్ కాలేజి విద్యార్థులకు అందాల్సిన వసతులు, సౌకర్యాలపై సీఎం, ఆరోగ్య శాఖ మంత్రిని అడిగే హక్కు తనకు ఉందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ తాను వ్యక్తిగత విమర్శలు చేయడం లేదని, కోరుట్ల, మెట్పల్లి ఆస్పత్రుల్లో వసతులు, వైద్యుల నియమకాలపై అసెంబ్లీలో మాట్లాడానని, తనను కోరుట్ల నియోజకవర్గ ప్రజలు రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్నారన్నారు. జగిత్యాల ఆత్మగౌరవాన్ని ఎమ్మెల్యే డా.యం. సంజయ్ తాకట్టు పెట్టారని, కోరుట్ల వాసులు జగిత్యాలకు వస్తున్నారని వ్యాఖ్యనించడం సరికాదని, వారి ఆరోగ్య అవసరాల కోసం హైద్రాబాద్ కు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు. తాను కోరుట్లలో రాజీనామా చేస్తానని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లడానికి సిద్ధామా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారు సాయిరెడ్డి, దారిశెట్టి రాజేష్, దశరథ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఫహీం, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి

**-ధర్మపురి ఎస్ఐ గురక మహేష్**



**చురకలు విలేకరి,ధర్మపురి, డిసెంబర్ 16 :** ధర్మపురి మండల గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ధర్మపురి ఎస్ఐ మహేష్ కోరారు. మంగళవారం ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ నిర్వహించబడే గ్రామాలలో ఎన్నికల రోజు 163 బిఎన్ఎస్ చట్టం అమలులో ఉంటుందని అభ్యర్థులు గాని,ప్రజలు గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఎవరైనా చట్ట విరుద్ధమైన లేదా సాంఘిక శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడి, పోలీస్ విధులకు లేదా ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 16 :** కోరుట్ల పట్టణానికి చెందిన దివ్యాంగ నాయకులు ఎండి. ఫారుక్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సహకారంతో రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించినట్లు జిల్లా దివ్యాంగ సంఘ నాయకులు తెలిపారు.మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఫారుక్ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో చికిత్సకు సహకరించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్లకు మృతుని కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంక దాసరి శ్రీనివాస్, అబ్లర్ మహమ్మద్ ఖాన్, శ్రీనివాస్, ఫిరోజ్, ఇంతియాజ్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు, వార్డుమెంబర్లకు సన్మానం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,డిసెంబర్ 16 :** జగిత్యాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లను మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్,మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమన్నారు.ఎమ్మెల్యేలకు సంబంధం లేకుండా గ్రామ పంచాయితీలకు నిధులు నుంజూరు అవుతాయని,ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని,బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నా వల్ల కాంగ్రెస్కు చెడ్డపేరు వస్తే... రాజీనామా చేస్తా...


**-జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 16 :** తన వల్ల కాంగ్రెస్‌కు కాని,మాజీ మంత్రి జీవన్ రెడ్డికి చెడ్డపేరు వస్తే తాను రాజీనామా చేస్తానని జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్లో ఏర్పాటు చేసిన నూతనతంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్ల అభినందన సభలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డిసిసి అధ్యక్షుడు నందయ్యను ఎమ్మెల్యే డా. సంజయ్‌తో సన్నిహితంగా ఉంటున్నారని,ఎమ్మెల్యేతో కార్యక్రమాల్లో పాల్గొనడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో స్పందించిన డిసిసి అధ్యక్షుడు నందయ్య మాట్లాడుతూ తనకు డిసిసి అధ్యక్ష పదవి జీవన్ రెడ్డి పెట్టిన బిక్ష అని, సందయ్య అంటే జీవన్ రెడ్డికి నమ్మిన బంటు అని,జీవన్ రెడ్డి అనుమతి లేనిదే తాను ఎక్కడికి వెళ్లనన్నారు. అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడే వాడని కాదని,తాను కరుడుగట్టిన కాంగ్రెస్ వాదినని,తనకు పదవి ఉన్నా లేకున్నా ఒక్కటేనని పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు.తనపై నమ్మకం ఉంచాలని,ఇంకా తనకు ప్రొబేషన్ పిరియేడ్ నడుస్తుందని, తన వల్ల కాంగ్రెస్, జీవన్ రెడ్డికి చెడ్డ పేరు వస్తే తాను రాజీనామా చేస్తానన్నారు.

# ధర్మపురి నియోజకవర్గంలో సర్పంచులెవరో తేలేది నేడే

**-గెలుపు ఓటములపై అభ్యర్థుల్లో ఉత్కంట**
**-పోలింగ్‌కు సర్వం సిద్ధం**
**-పోలీసుల భారీ బందోబస్తు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 16 :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియో జకవర్గం 6మండలాల్లో మూడవ విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్ బుధవారం జరగనుండగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ సిబ్బంది మంగళవారం సామాగ్రి తో పోలింగ్ కేంద్రాలకు చేరుకు న్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి 2 గంటలనుండి మొదట వార్డ్ సభ్యులు, అనంతరం సర్పంచ్ ఓట్లలెక్కింపు చేపట్టనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టారు. నియోజకవర్గంలో ధర్మపురి, వెల్గటూర్,గొల్లపల్లి,బుగ్గారం,పెగడపల్లి, ఎండపల్లి మండలాల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనుండగా ఈ నియోజక వర్గం ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్‌కు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.తమ పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవడానికి వివిధ మండలాల్లోని గ్రామాల్లో ప్రచారం కూడా నిర్వహించారు. రెండు విడతల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే అత్యధిక స్థానాలు గెలుపొంద దంతో మూడవ విడతలో కూడా అదే రిపీట్ అవుతుందనే దీమా తో ఉన్నారు. అయితే ఇదే నియోజక వర్గానికి ఇంతకు ముందు ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కూడా తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు.దీనితో ఎవరి అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందుతారన్న విషయం లోప్రాధాన్యత చోటుచేసుకుంది. కొన్నిచోట్ల పార్టీ మద్దతు దారుల తోపాటు రెబల్స్ కూడా పోటీలో నిలవడం ఓటర్లుఎవరిని సర్పం చులుగా ఎన్నుకొంటారో తెలియని పరిస్థితి. వారం రోజులుగా ప్రచారం నిర్వహించి ఓటర్ల మద్దతు కూడగట్టడానికి అభ్యర్థులు అన్నిరకాల అస్త శస్త్రాలు ఉపయోగించినప్పటికీ ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపు తారో నన్న ఉత్కంఠ నెలకొంది.పంచాయతీ ఎన్నికల్లో మద్యం,డబ్బు ప్రభావం గెలుపు,ఓటము లపై చూపనుండడంతో ఓటర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియని పరిస్థితి.మొత్తానికి ధర్మపురి నియోజక వర్గపరిధి మండలాల్లోని గ్రామాల సర్పంచులుగా ఎవరు గెలుస్తారో,ఎవరు ఓడుతారో నేటి సాయంత్రం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ**
**-ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి**
**-మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) డిసెంబర్ 16 :** పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి,ఎలిగేడు,సుల్తానాబాద్ ఓదెల మండలాలలోని 91 గ్రామ పంచాయ తీలు,852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని,6 గ్రామ పంచాయతీలు,215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పా టు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అధికా రులు తమ ఎన్నికల విధులను కట్టు దిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న, బషీరొద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పద్యాల పఠన పోటీలు



**చురకలు విలేకరి,రాయికల్,డిసెంబర్ 16 :** రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు మహాకవి బమ్మెర పోతన రచించిన మహాభాగవతం, నన్నయ్య తిక్కన ఎర్రనలు కవిత్రయం రచించిన వ్యాసభారతం లోని ఎంపిక చేసిన తెలుగు పద్యాలు పఠనం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పద్యాల పఠనం కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కంచి పీఠాధిపతి ఆధ్వర్యంలో అందించిన సర్టిఫికెట్,అమ్మవారి ఫోటో,కంకణం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు చెరుకు మహేశ్వరశర్మ ఉపాధ్యాయులు జి.తరంగణి, ఎ.రజిత,పి.రమేష్,పి.సృజన తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-నేడు జరిగే పోలింగ్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**
**-జనరల్ అబ్జర్వర్ జి. రమేష్**



**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 16 :** మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు, నేడు జరిగే పోలింగ్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలింగ్ సిబ్బందిని మూడో విడత ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జి. రమేష్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి, పెగడపల్లి గ్రామాలలో, గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం మూడో విడత ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డైరెక్టర్ ఆఫ్ ఎస్ సి ఈ ఆర్ టి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శరీర దానంకు తల్లి, బిడ్డ అంగీకారం

**- ఆదర్శంగా నిలిచిన తల్లి, బిడ్డ**
**- అభినందించిన సదాశయ ఫౌండేషన్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 16 :** తల్లి చూపిన దారి... కూతురు ఎంచుకున్న గమ్యం... మానవ త్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచి శభాష్ అనిపించుకున్నారు తల్లి, బిడ్డ. రామగుండం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష,ఆమె తల్లి శారద తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.తమ మరణానంతరం నేత్రాలు,అవయవాలతోపాటు శరీరాన్ని కూడా దానం చేస్తామని ప్రకటిస్తూ మానవత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు .పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శిరీష,విద్యతో పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు.మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారద సదాశయ ఫౌండేషన్ నిర్వహి స్తున్న అవయవదాన అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ఈ మహత్తర నిర్ణయానికి వచ్చారు. మరణానంతరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా శరీరాన్ని దానం చేయాలని శారద తన కూతురు శిరీషకు తెలియజేశారు.తల్లి ఆలోచనను గౌరవించిన శిరీష కూడా అదే బాటలో నడుస్తానంటూ తల్లితో పాటు తాను కూడా అవయవాలు, శరీరాన్ని దానం చేస్తానని అంగీకరిం చారు.ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో తల్లి, బిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా సలహాదారు తడబోయిన్న రామన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రఘురాం తదితరులు ప్రశంసించారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 16 :** రామగిరి మండలం ఆదివారం పేట సర్పంచ్‌గా ఇటీవలే ఎన్నికైన ఇల్లందుల సంజీవ్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా హైదరాబాద్లో కలిశారు.హైదరాబాద్‌లో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని అసెంబ్లీ హాల్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన ఆదివారంపేట గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఇల్లందుల సంజీవ్ మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ ముత్తారం పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ ఎలువాక కొమురయ్య వార్డు సభ్యులు అరెల్లి విజయ సాయిలు యాదవ సంఘం అధ్యక్షులు కొమ్ము రాజా కొమురయ్య మేడగొని కుమార్ తదితరులు శ్రీధర్ బాబుని శాలువాలతో సన్మానించారు.

# విటిసిలో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 16 :** సింగరేణి వ్యాప్తంగా ఈనెల 8నుండి 20వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు.వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ విటిసి లో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని, గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని,బాగా చదువుకున్న వారు అంతర్గత పరీక్షలు



రాసి పదోన్నతులు పొందాలన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు. కార్యక్రమం లో ఎస్వోటూజియం బండి సత్యనారా యణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, తనిఖీ బృందం సభ్యులు వి.వి.మధుకర్, వి.వెంకటరాజు, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ ఎ.శ్రీనివాస్, శిక్షకులు యం.వీరన్న, ఎన్.సాంబయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసిన అచ్చ వినోద్ కుమార్





**చురకలు ప్రతినిధి,వరంగల్ డిసెంబర్ 16 :** ఖిలా వరంగల్ రాతికోట మోట్ కార్యక్రమానికి శంకుస్థాపన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ చేశారు.అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను మర్యాద పూర్వకంగా వరంగల్ జిల్లా పెరుక అధ్యక్షులు అచ్చ వినోద్ కుమార్ కలిసి అభినందనలు తెలిపారు.నగరంలోని శంభుని గుడిలో ఉన్న దేవత మూర్తుల విగ్రహాలు అస్తవ్యస్తంగా ఉన్న నంది విగ్రహాన్ని పంచముఖ శివ లింగాన్ని శాస్త్రీయంగా వేద పండితులచే పుణ ప్రతిష్ట చేయాలని మంత్రి వర్యులు కొండా సురేఖ దృష్టికి భక్తుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందని వరంగల్ జిల్లా పెరుక అధ్యక్షులు అచ్చ వినోద్ కుమార్ తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**-బాల్య వివాహం గురించి తెలిస్తే 1098కి సమాచారం ఇవ్వండి**
**-చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16 :**
కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలోని మహిళా సంఘాలకు, పాఠశాల లో మరియు అంగన్వాడీ కేంద్రం లో బాల్య వివాహ ముక్త్ బారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహల పైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ మాట్లాడుతు బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహల గురించి తెలిస్తే 1098 కి ఫోన్ చేయాలన్నారు. ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయి వయసు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిపిస్తే మానసిక, శారీరక అనర్థాలు సంభవిస్తాయని వారు పేర్కొన్నారు. వారికి జన్మించే పిల్లలు కూడా ఆరోగ్యకరంగా ఉండరని వైకల్యం కలిగి ఉంటారనే విషయాన్ని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. యుక్త వయసు పిల్లలతో తల్లి తండ్రులు ప్రేమగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ ప్రియాంక, పాఠశాల టీచర్స్ రంగయ్య, ఉషావాణి మహిళా సంఘాల వివో పావని, అంగన్వాడీ టీచర్ సుజాత, మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ సర్పంచ్‌కు సన్మానం



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 16 :** ఇటీవల గెలుపొందిన రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ లను మున్నూరు కాపు సంఘం అత్తినేని వాడ ప్రజల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధితోపాటు, ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందేలా పాలన కొనసాగించాలన్నారు. మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్‌ను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు

**-సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను శాలువాలతో సన్మానించిన సుడా చైర్మన్**
**-గ్రామాల సమస్యలు, అభివృద్ధిపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో చర్చలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16 :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల సమస్యలు అభివృద్ధిపై నరేందర్ రెడ్డితో చర్చించారు.జిల్లా మంత్రుల సహకారంతో మరియు సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామని ఏసమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మా వద్దకు రావచ్చుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ను కలిసిన వారిలో చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య,దుబ్బపల్లి సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి, ఏలబోతారం సర్పంచ్ తప్పట్ల రాజు,జూబ్లీ నగర్ సర్పంచ్ కమలాకర్,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మీనారాయణ, బహదూరా?న్ పేట్ సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, దుబ్బపల్లి ఉప సర్పంచ్ అల్వాల శ్రీకాంత్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,వేల్పుల రవీందర్ రావు,మీసాల సాయిలు,బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడానికి కుట్ర**
**-తెలంగాణలోని కేంద్ర మంత్రులు,ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలి**
**-ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం కొత్త బిల్లుపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16 :**

20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఎ ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ ఒక్క పథకం తీసుకురాకపోగా ఉన్న పథకాలను తొలగిస్తోందని అన్నారు.. పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఎ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ కనీసం



కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని అన్నారు.. పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని అన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్, మేకల నర్సయ్య,రమణా రెడ్డి,సుదర్శన్, మేరాజ్,మాసుం ఖాన్,తోట అంజయ్య, బషీర్, పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,అష్రఫ్,బత్తుల రాజ్ కుమార్, బషీర్,భారీ,సాయిరాం,ఉప్పరి అజయ్, యోనా తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం మహిళ డాక్టర్ హిజాబ్‌ను తొలగించిన

# బీహార్ సీఎం నితీష్ కుమార్‌పై చర్య తీసుకోండి

**-రాష్టప్రతికి, బిహార్ గవర్నర్ కు ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16 :** బీహార్ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సోమవారం రోజు ముస్లిం మహిళ డాక్టర్ నస్రత్ పర్వీన్ హిజాబ్ ను బలవంతంగా తొలగించటం చాలా అన్యాయం అని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కార్యాలయంలో ఆయుష్ వైద్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న సమయములో ఆయుష్ డాక్టర్ గా నియమకమైన నస్రత్ పర్వీన్ బురా?లో హిజాబ్ తోని వచ్చిన ఆమెను బలవంతముగా ఆమె ముఖముపై ఉన్న హిజాబ్ ను తొలగించి చిరునవ్వు నవ్వుతున్న బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఇలా బలవంతంగా హిజాబ్ తొలగించటం చాలా అన్యాయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలకు ఇగ ముందు ఎవరు కూడా ఇలాంటి పనులు చేయొద్దని నితీష్ కుమార్ పై చర్య తీసుకోవాలని భారతదేశ రాష్ట్రపతి శ ద్రౌపతి ముర్మూ, బిహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ లకు రిప్రజెంటేషన్ పంపించినట్లు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు.హిజాబ్ ను బలవంతంగా నస్రత్ పర్వీన్ ముఖము నుండి ఒక ముఖ్యమంత్రి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.బీహార్ రాష్ట్రంలో ఆయుష్ డాక్టర్లుగా వెయ్యి మంది నియామకమైన వారిలో నుండి పదిమందిని ముఖ్య మంత్రి కార్యాలయంలో పదిమంది ఆయుష్ డాక్టర్లకు నియామక పత్రాలు ముఖ్య మంత్రి నితీష్ కుమార్ చేతుల మీదుగా ఇప్పించే సమయంలో ఒక రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలవంతముగా నస్రత్ పర్వీన్ ముఖంపై ఉన్న హిజాబ్ తొలగించి ఆమె ముఖం చూడడానికి ప్రయత్నం చేసిన బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పై చర్యలు చేపట్టాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు రాష్ట్రపతి బీహార్ గవర్నర్కు రిప్రజెంటేషన్ పంపించటం జరిగిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు.

## ఆర్.జి-త్రీ, ఎ.పి.ఎ.ఏరియాలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 16 :** సింగరేణి సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు, మంగళ వారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి ఏరియా పర్యటనకు విచ్చేసిన సందర్భముగా రామగుండం-3, ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లను మర్యాద పూర్వకంగా కలిశారు.వారిని జియంలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి సెక్యూరిటీ కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ సిబ్బందినీ పరిచయం చేసుకోవడం జరిగింది. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పలు సెక్యూరిటీ చెక్ పోస్టులను తనిఖీ చేశారు.భద్రతా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ,సంస్థ ఆస్తులు, సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటూజియం లు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఐఇడి డిజియం బి.టి. మురళి కృష్ణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, జేమేదార్ కె.సదయ్య, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారుల వైఖరికి నిరసనగా అంబేద్కర్‌కు వినతిపత్రం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 16 :** హుజురాబాద్లో విద్యాశాఖ అధికారుల తీరుకు నిరసనగా పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ అంద జేశారు.అనంతరం ఆయన మాట్లాడు తూ విద్యాధికారి,స్కూల్ అసిస్టెంట్ (గణితం) గోపాల్ రెడ్డి కుమ్మక్కై కార్యాలయ విధుల పేరిట బోధనేతర పనులు చేస్తున్నారని ఆరోపించారు.దీనిపై జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో, విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు,కమిషనర్,డైరెక్టర్లకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట కాలక్షేపం చేశారని రెండేళ్లుగా ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు పొందాడని అన్నారు. తక్షణమే ఎంఈఓను, ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని సూర్య కిరణ్ తెలిపారు.

## ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 16 :** 1971 డిసెంబర్ 16న పాకిస్తాన్తో జరిగిన యుద్ధంలో భారత సైనికులు చూపిన ధైర్య సాహసాలను స్మరించుకుంటూ మంగళవారం జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎసిఎస్ రాజు మాట్లాడుతూ 1971 నాటి భారత్- పాకిస్తాన్ యుద్ధం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ అధ్యాయమన్నారు. నాడు యుద్ధంలో భారత సైనికులు చూపిన త్యాగాలు, ధైర్య సాహసాలను స్మరించుకోవాల్సిన బాధ్యతపై అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కిన పెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, గంగాధర్, శ్రీనివాస్, బాలన్న, కృష్ణ, రాజన్న, శ్రీనివాస్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జాగృతి జనం బాట

**-కవితక్క చేపట్టిన జనం బాట అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం**
**-కవితక్క లేవనెత్తిన ఐ డి పి ఎల్ భూముల విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**
**-ప్రజలు కోరుకుంటే త్వరలోనే రాజకీయ శక్తిగా తెలంగాణ జాగృతి**
**-తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16 :** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జనం బాట కార్యక్రమంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో విఫలం చెందిన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నిస్తూ. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కవితక్క జాగృతి జనం బాటలో భాగంగా రెండు నెలలుగా పదకొండు జిల్లాలను పూర్తిచేసుకుని అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జాగృతి బలోపేతానికి ప్రజల మద్దతును, ప్రజల సూచనలను, సలహాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతా ఉంటే కొంతమంది స్వార్థపరులు కబ్జాకోరులు కవితక్క మీద ఇష్టమైన విధంగా మాట్లాడుతున్నారు అలాంటి నాయకుల తీరును కరీంనగర్ జిల్లా జాగృతి తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. కవితక్క బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక తెలంగాణనే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే అది ఓర్వలేని జగదీశ్వర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాధవరం కృష్ణారావు ల కడుపులు తరుక్కుపోయి బీసీలకు రిజర్వేషన్ వస్తే తమకు ఎక్కడ ఇబ్బంది అవుతుందో అని కక్షగట్టి ఒక ప్లాన్ ప్రకారం జిల్లాకు ఒక నాయకుడు కవితమ్మ మీద ఆరోపణలు చేస్తున్నారు. కవితక్క చేపట్టిన జనం బాటలో అత్యధికంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది గతంలో చేసే అవకాశం ఉన్న చెయ్యని ఇప్పుడు ఉన్న ప్రతిపక్షాన్ని కూడ ప్రశ్నిస్తుంది కేంద్రంలో అధికారంలో ఉండి బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చే స్థానంలో ఉండి ఇవ్వని బిజెపిని కూడ ప్రజల ముందు దోషిగా నిలబెడుతుంది. ఇవన్నీ గమనించిన తెలంగాణ ప్రజలు, బడుగు బలహీన వర్గాలు కవితక్క ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని, జాగృతి ఒక రాజకీయ వేదికగా మార్చాలని ప్రజలు కోరుకుంటారు దానికి నిదర్శనమే నిన్న సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కవితమ్మను ప్రజలు కోరడంతోనే అర్థమయి పోయింది. బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు కవితమ్మ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవ చేయాలన్నదే జనం బాటలో అనేకమంది ప్రజలు తండోపతండాలుగా కవితమ్మ వద్దకు వచ్చి తమ గోడును వెలబోసుకోవడమే ఇందుకు నిదర్శనం. అది గిట్టని నాయకులు, కుహనా మేధావులు ప్యాకేజీలు తీసుకొని కవితమ్మ మీద ఆరోపణలు చేస్తున్నారు అలాంటి వారందరికీ జాగృతి కరీంనగర్ జిల్లా పక్షాన హెచ్చరిస్తున్నాం. అనవసరంగా తమ స్థాయిని మరిచి కవితక్క మీద అసత్యపు ప్రచారం కానీ అనవసరపు విమర్శలు కానీ చేస్తే జాగృతి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు మీకు ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెబుతామని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాగృతి జిల్లా నాయకులు బూడిగ పరుశురాం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, ఆటో విభాగం జిల్లా నాయకులు కొత్తూరి రఘు, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవదశ గ్రామ పంచాయతీ

# ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**-సీపీ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 16 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 16, 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**

**మూడవదశ మండలాలు (5):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి.

**గ్రామ పంచాయతీలు:** 111

**మొత్తం పోలింగ్ కేంద్రాలు:** 1034

**ముఖ్య భద్రతాంశాలు:** ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు.

**సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు:** గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:** మూడవదశ ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు,178 హోం గార్డ్స్‌తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.

**కమ్యూనికేషన్ & నిఘా :** సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**నిషేధాజ్ఞలు :** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం :** ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.

సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# పేరుమార్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలో గడ్డం వంశీకృష్ణ నిరసన

**-"ఇది రాజ్యాంగంపై దాడి" - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్ డిసెంబర్ 16 :** ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ఇజిఏ) పేరు మార్పును నిరసిస్తూ పార్లమెంట్ లోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంజీఎంఆర్ఈజీఏ పథకంలోని మహాత్మా గాంధీ పేరు తొలగించాలనే ప్రయత్నం రాజ్యాంగంపై చేసిన దాడి అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి వెన్నెముకగా రూపొందించిన ఈ పథకాన్ని రాజకీయ కారణాలతో బలహీనపరచాలనే ప్రయత్నాన్ని ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఇది పేదలకు పని, గౌరవం, జీవన భద్రతను హామీ ఇచ్చిన రాజ్యాంగ పరమైన హక్కు అని తెలిపారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించి, సంక్షోభ కాలాల్లో ఆశగా నిలిచిన ఈ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం అంటే భారతదేశ ఆత్మపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. గాంధీజీ పేరు న్యాయం, శ్రమ, చివరి వరుసలో ఉన్న పేదవాడి ఆశకు ప్రతీక అని పేర్కొంటూ, స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా బీజేపీకి గాంధీజీ పేరు ఎందుకు భయం? అని ప్రశ్నించారు. ఇది సంస్కరణ కాదు, రాజకీయ ప్రతీకారమనిబీ ఇది పాలన కాదు – చరిత్రను చెరిపేయాలనే ప్రయత్నమని ఎంపీ వంశీకృష్ణ మండిపడ్డారు. ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఏ పై దాడి అంటే రాజ్యాంగంపై దాడే అని స్పష్టం చేస్తూ, గాంధీజీ విలువలను కాపాడేందుకు దేశం మొత్తం ప్రతిఘటిస్తుందని అన్నారు.

# ప్రతాప లక్ష్మికి కన్నీటి వీడ్కోలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 16 :** పాత హుజురాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతాప శ్రీనివాస్ మాతృమూర్తి, మాజీ సర్పంచ్ దివంగత ప్రతాప చాందయ్య సతీమణి ప్రతాప లక్ష్మి అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య మంగళవారం జరిగాయి. ప్రతాపలక్ష్మి సోమవారం సాయంత్రం మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రతాప లక్ష్మి పార్థివ దేహం వద్ద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. మాజీ ఎంపీపీ కందుల ఆది రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకుడు గందె శ్రీనివాస్, చింత శ్రీనివాస్, కొయ్యడ కమలాకర్, ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, భీమగోని సురేష్, ప్రతాప రామకృష్ణ, మునిసిపల్ సూపర్వైజర్ ప్రతాప రాజు, అలాగే పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రతాప శ్రీనివాస్ మిత్రులు అంత్యక్రియలో పాల్గొన్నారు. లక్ష్మీ మృతికి పలువురు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ప్రతాప శ్రీనివాస పరామర్శించి ఓదార్చారు.

### చివరి దఫా పంచాయతీ

# ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**-జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16 :** మూడవ(చివరి) విడతలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట,ఇల్లందకుంట,ప ుజురాబాద్,వీణవంక,వి. సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్‌లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బంది తో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్,రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికా రులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్,జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయ వంతం గా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు ఉన్నారు.



# ఎన్నికల కోసం సర్వం సిద్ధం



**-పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సిబ్బంది**

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబరు 16 :** ధర్మపురి మండలంలో నేడు జరిగే పంచాయితీ ఎన్నికల కోసం మంగళవారం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ధర్మపురి మండల పరిధిలో 22 గ్రామ పంచాయితీల్లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులు,సిబ్బంది పోలింగ్ కేంద్రాల కు తరలి వెళ్లారు. ఎన్నికల సిబ్బందికి జిల్లా అధికారులు పలు సలహాలు, సూచనలు అందించారు. ధర్మపురి మండలంలోని 22 సర్పంచ్ స్థానాలకు 88 మంది అభ్యర్థులు, 159 వార్డు స్థానాల కోసం 409 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ధర్మపురి మండలం లో 8 రూట్ల పరిధిలో నలుగురు జోనల్ అధికారులను నియమించారు. మొత్తం పోలింగ్ కేంద్రాలకు 30 మంది రిటర్నింగ్ అధికారులు 21 మంది ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు. 360 మంది అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారులు, నలుగురు టీవోటీలు, అదనంగా 50 మంది ఇతర సిబ్బందిని నియమించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే పోలింగ్ అధికారులు, సిబ్బంది స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఆయా రూట్లకు కేటాయించిన పలు వాహనాల ద్వారా ఎన్నికల కోసం వాడే పోలింగ్ సామాగ్రితో తరలి వెళ్లారు. ఎన్నికల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటు వేసేందుకు జారీ చేసిన ఓటరు ఫోటోతో కూడిన స్లిప్పు, ఓటర్లకు 14 రకాల గుర్తింపు కార్డులు ఉపయోగించుకునేలా అవకాశం కల్పించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు రమేష్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ పరిశీలించారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహాసభలు విజయవంతం చేయండి

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, డిసెంబర్, 16 :** ఈరోజు గారేపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభల కనపత్రాలను ఆవిష్కరిం చడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తి కాబోతున్నది రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40, సంవత్సరాలు అవిశ్రాంత పోరాటం నడిపారు ఈ క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది సంభాషించింది రగిలి పోయింది మొదటి దశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు 360 మంది విద్యార్థులు పోలీసు స్థూటాలకు బలయ్యారు తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షలు సజీవంగా ఉంచారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండ పైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు నేలలో ప్రధాన విప్లవ పార్టీగా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్ను విడుదల చేసింది ఆ డాక్యుమెంట్ ప్రజలను ప్రజాసాంకవాదులను మేధావులను కళాకారులను విశేషంగా ప్రభావితం చేసింది. ఈ కక్రమంలో భువనగిరి డిక్లరేషన్ సూర్యాపేట డిక్లరేషన్ వరంగల్ డిక్లరేషన్లు తెలంగాణ సమాజంలొ పెద్ద కదలికను తీసుకు వచ్చాయి మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు తెలంగాణ జన సభ తెలంగాణ ఐక్యవేదిక తెలంగాణ మహాసభ తెలంగాణ సంస్కృతి వేదిక తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పాడి నిర్మాణాత్మక కృషి చేశాయి. 2001లో కొందరు పార్లమెంటరీ రాజకీయ నాయకుల తెలంగాణ ఉద్యమంలోకి ప్రవేశించి తమ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారు 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి హత్యలు దాడులు బెదిరింపులు అరెస్టులు కొనసాగించారు. పార్లమెంటరీ రాజకీయ నాయకులు కూడా అనేక పరిమితులు విధించారు. ఈ కారణాల వల్ల తెలంగాణ ఉద్యమంలొ స్తబ్దత ఏర్ప డింది ఇది గమనించిన ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ గా ఏర్పడి క్షేత్ర స్థాయి ఉద్యమాలకు పూనుకున్నారు అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారు. ఈ కాలంలోనే రాజశేఖర్ రెడ్డి మరణం కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతు న్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గింది ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ ఏర్పడింది రాజకీయ జేఏసీ ఉనికి లోకి వచ్చింది మళ్ళీ తెలంగాణ ఉద్యమం లో దోబూచులాట మొదలైంది ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులం దరూ ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడింది పార్లమెంట్లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్తో టీపీఎఫ్ పని చేసింది తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్దించాలని లక్ష్యంతో తన కార్యకర్తలను రూపొందిం చుకుంది అమరులు గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించింది 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా సంస్థ పోరాడింది ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్టు చేసి జైలు పాలు చేసింది అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉంది ఈ క్రమంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకోవడానికి సంసిద్ధమయింది. అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు కార్మికులు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 28 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు మహాసభలను విజయ వంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదన కుమారస్వామి. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర గట్టయ్య. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ నెంబరు బాలసాని రాజయ్య. యువై ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు. తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్. పౌర హక్కుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్. ఆదివాసి నాయకులు పొలం ప్రసాదు. తదితరులు పాల్గొన్నారు

### మంత్రి వ్యూహాత్మక

# భాగస్వామ్యంతో పారిశ్రామిక ప్రగతి

**-శ్రీధర్ బాబును సన్మానించిన తాడూరి శ్రీమన్నారాయణ**

**చురకలు విలేకరి, పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబరు 16 :** రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రీస్ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబును సోమవారం బీసీ సామాజిక ఉద్యమకారుడు తాడూరి శ్రీమన్నారాయణ మంత్రి నివాసంలో ఘనంగా సన్మానించారు తెలంగాణ రెజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు వ్యూహాత్మక భాగస్వామ్యం వల్ల రాష్ట్రానికి ఐదు లక్షల అరవై వేల కోట్ల పెట్టుబడులు రావడం పరిశ్రమల శాఖ మంత్రిగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన కానుకగా పేర్కొన్నారు ప్రపంచ పారిశ్రామిక సదస్సు దావోస్ లో జరిగిన భాగస్వామ్యంతో కూడా లక్ష అరవై వేల కోట్ల పెట్టుబడును తీసుకురావడం రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించడం దేశంలో ఏ ఐటి మంత్రి దక్కని ఘనవిజయమని ఆయన పేర్కొన్నారు తన మంత్రి పదవి రెండు సంవత్సరాల లోనే తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడుల రాజధానిగా ప్రపంచ పటంలో ఉంచడం శ్రీధర్ బాబుకు వచ్చిన గౌరవం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదృష్టమని తాడూరు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన సెమీ కండక్టర్ పరిశ్రమ పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేసేందుకు కేంద్రంతో మాట్లాడవలసిందిగా ఈ సందర్భంగా గుర్తు చేసినట్లు తాడూరు శ్రీమన్నారాయణ తెలిపారు.

